# ఆశా కార్యకర్తల నియామకపు ప్రకటన

అనంతపురము జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి పరిధిలో గల **మునిసిపాలిటి/మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో స్లమ్/వార్డులో 85 Rural & 09 Urban ఆశా కార్యకర్త ఖాళీలను భర్తీ చేయుటకు నిర్ణయించడమైనది. సదరు స్లమ్/వార్డుల్లో నివసించే అర్హత గల మహిళా అభ్యర్థుల నుండి ధరకాస్తులు కోరబడుచున్నవి.అభ్యర్థులు తమ ధరకాస్తులను 11-12-2022 తేధీలోపుగా ఆ స్లమ్ పరిధిలో ఉన్న PHC / UPHC మెడికల్ ఆఫీసర్ గారికి స్వయముగా అంధచేసి రశీదు పొందగలరు.నిర్ణీత గడువు ముగింపుతర్వాత అభ్యర్థుల ధరకాస్తులు స్వీకరించబడవు.** (ఖాళీల పూర్తి వివరములకు జిల్లా అధికారిక వెబ్ సైట్ https://ananthapuramu.ap.gov.in ను సందర్శించ గలరు ).

## అభ్యర్థులకు కావలసిన అర్హతలు:

1. **తప్పనిసరిగా మహిళా అభ్యర్థి , సంభంధిత స్లమ్/వార్డు లో నివసిస్తూ , 25సంll నుండి 45 సంll వయసు కలిగి ,వివాహితై ఉండాలి.**
2. **వితంతువులు,విడాకులు పొందిన,భర్తనుండి విడిపోయిన లేదా నిరాశ్రయురాలైన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడును.**
3. **పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి.**
4. **తెలుగు బాగా చదవడం , రాయడం తప్పనిసరిగా వచ్చి ఉండాలి.**
5. **ఆరోగ్యం, సంక్షేమం,పారిశుధ్యం, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం వంటి సమస్యలపై అవగాహన , చక్కగా ఇతరులకు వివరించే తత్వం , నాయకత్వ లక్షణం , సమస్యల పరిస్కారానికి తగు చొరవ , సానుకూల ధృక్పథం కలిగి ఉండాలి.**
6. **ప్రభుత్వేతర – స్వచ్ఛంద సంస్థల నందు పనిచేసిన / చేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.**

## ధరఖాస్తుతో పాటు అందచేయ వలసిన ధృవ పత్రములు:

1. నివాస ధృవీకరణ పత్రము( తహాశీల్దారు ద్వారా జారీ చేయబడిన నివాస ధృవీకరణ పత్రము/రేషన్ కార్డు/ బి.పి.యల్ కార్డు/వోటరు కార్డు/ఆధార్ కార్డు/ బ్యాంక్ పాసు పుస్తకము)
2. 10 వ తరగతి సర్టిఫికేట్ కాపీ.
3. **ప్రభుత్వేతర – స్వచ్ఛంద సంస్థల నందు పనిచేసిన / చేస్తున్నట్లుగా ధృవీకరణ పత్రము కాపీ.**
4. **5సంll లోపు పిల్లలు ఉన్నట్లయితే పూర్తిగా వయసుకు తగ్గ టీకాలు ఇప్పించినట్లుగా తగు ధృవ పత్రం/ మాతా శిశు సంరక్షణ కార్డు కాపీ.**
5. **వైవాహిక స్థితి : వితంతువు/విడాకులు పొందిన/భర్తనుండి విడిపోయిన/ లేదా నిరాశ్రయురాలైనట్లయితే, వైవాహిక స్థితికి సంభంధించిన స్వంత డిక్లరేషన్.**

**సూచన: పై నియామకమునకు సంభంధించిన ఖాళీలు / అర్హత నిభంధనలలో మార్పులు,చేర్పులు చేయుటకు లేదా యెటువంటి కారణములు చూపకుండానే ఈ నియామకపుప్రకటనను రాద్దు చేసే అధికారము ఛైర్మన్/, డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటి /సిటి హెల్త్ సొసైటి వారికి కలదనితెలియపరచడమైనది.**